త్వరలో 108 ఉద్యోగుల సమస్యలు పరిష్కారం

- వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

108 వాహనాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఆంధ్రప్రదేశ్ 108 సర్వీసెస్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్‌కు వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. యూనియన్ నాయకులు మంత్రిని విజయవాడలో కలిసి పలు అంశాలపై గురువారం వినతిపత్రం అందజేశారు. 108 ఉద్యోగులకు 8 గంటల పని విధానం అమలు చేయాలని, వార్షిక ఇంక్రిమెంట్లు ఇవ్వాలని నాయకులు కోరారు. సర్వీసులో చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియో చెల్లించాలన్నారు. ఇఎంటిల సర్వీసును పరిగణనలోకి తీసుకుని వైద్యారోగ్యశాఖలో నియమించే ఇఎంటి పోస్టుల్లో అవకాశం కల్పించాలని కోరారు. డ్రైవర్ సర్వీసులను కూడా పరిగణనలోకి తీసుకుని ఆర్‌టిసి నియామకాల్లో ప్రాధాన్యత కల్పించాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో యూనియన్ గౌరవాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి కిరణ్‌కుమార్, కెవి నరసింహారావు, అసోసియేట్ అధ్యక్షులు మహేష్, కార్యనిర్వాహక అధ్యక్షులు ఆర్ శ్రీనివాసరావు, కోశాధికారి ఎం శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

అదనపు ఇఒకు చెక్కును అందజేస్తున్న దాత

ఎస్‌వి అన్నప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళం

ప్రజాశక్తి - తిరుమల

ఎస్‌వి అన్న ప్రసాదం ట్రస్ట్‌కు గురువారం రూ. కోటి విరాళం అందింది. కాకినాడకు చెందిన ప్రసన్న కోట విరూపా పవర్ ప్రాజెక్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.1,00,01,116/- విరాళం అందించారు. ఇందుకు సంబంధించిన చెక్కును దాత తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలలో అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు.

బయో సింథటిక్ ఉడ్ పరిశ్రమలను ప్రోత్సహిస్తాం

- ఆరియా గ్లోబల్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పర్యావరణహిత ఉత్పత్తులైన బయో సింథటిక్ ఉడ్, హైడ్రో ఫోయిల్ బోట్ల తయారీ పరిశ్రమలను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో బయో సింథటిక్ ఉడ్, హైడ్రో ఫోయిల్ బోట్ల తయారీలో పేరెన్నికగన్న ఆరియా గ్లోబల్ కంపెనీ ప్రతినిధులు మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు సంపత్‌కుమార్ సింథటిక్ ఉడ్, హైడ్రో ఫోయిల్ బోట్ల ప్రత్యేకతలపై మంత్రికి వివరించారు. తమకు అవకాశం కల్పిస్తే రూ.300 కోట్లతో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సహజ సిద్ధమైన చెక్కకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్లాస్టిక్ వ్యర్థాల నుండి బయో సింథటిక్ ఉడ్‌ను తయారు చేస్తామని తెలిపారు. అడవులను సంరక్షించేందుకు ఈ బయో సింథటిక్ వినియోగం దోహదం చేస్తుందన్నారు. అధునాతన టెక్నాలజీతో హైడ్రో ఫోయిల్ బోట్లకు డిమాండ్ కూడా వుందన్నారు. మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ... ఈ అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

'ఎసెన్షియా' యాజమాన్యాన్ని శిక్షించాలి

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

అనకాపల్లి జిల్లా ఫార్మా సిటీలోని ఎసెన్షియా యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే రియాక్టర్ పేలి కార్మికులు మృత్యువాత పడ్డారని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు అన్నారు. చనిపోయిన ఒక్కో కుటుంబానికి రూ.కోటి చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని కోరారు. కంపెనీ యాజమాన్యాన్ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గురువారం కెజిహెచ్ మార్చురీ వద్ద బాధిత కుటుంబాలను సిఐటియు విశాఖ, అనకాపల్లి జిల్లాల ప్రధాన కార్యదర్శులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, జి.కోటేశ్వరరావు, సిపిఎం విశాఖ, అనకాపల్లి జిల్లాల కార్యదర్శులు ఎం.జగ్గునాయుడు, కె.లోకనాథంతో కలిసి పరామర్శించారు.

మృతులు, క్షతగాత్రుల కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న నర్సింగరావు

అనంతరం ఆస్పత్రి బయట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో నర్సింగరావు మాట్లాడుతూ.. బుధవారం మధ్యాహ్నం ప్రమాదం జరిగితే బాధిత కుటుంబాలకు యాజమాన్యం సమాచారం ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. రియాక్టర్ పేలుడుకు స్లాబ్ మొత్తం కూలిపోయి అక్కడికక్కడే 17 మంది కార్మికులు మృతిచెందారని, 34 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ ప్రమాదానికి ప్రభుత్వం, యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమన్నారు. ఈజ్ ఆఫ్ బిజినెస్ పేరుతో కంపెనీలలో ఏ విధమైన సేఫ్టీ ఆడిట్, ఇన్‌స్పెక్షన్స్ జరపడం లేదన్నారు. ప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీలు ఇచ్చిన సిఫార్సులను అమలు చేయకపోవడం వల్లే ఇటువంటి ప్రమాదాలు పునరావృతమవుతున్నాయని తెలిపారు. గతంలో ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదంలో చనిపోయిన 12 మంది కార్మికులకు రూ.కోటి చొప్పున పరిహారం ఇచ్చారని, తరువాత చనిపోయిన ముగ్గురికీ నష్ట పరిహారం చెల్లించలేదని తెలిపారు. కార్యక్రమంలో ఫార్మా సిటీ వర్కర్స్ యూనియన్ నాయకులు గనిశెట్టి సత్యనారాయణ, వివి.శ్రీనివాసరావు, శ్రామిక మహిళా కన్వీనర్ పి.మణి, సిపిఎం కార్పొరేటర్ బి.గంగారావు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుల సమస్యల పరిష్కారం కోసం 24న ధర్నా

- విజయవంతం చేయాలని సిపిఎం నేత సిహెచ్ బాబూరావు పిలుపు

ప్రజాశక్తి-విజయవాడ

ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు, గంపలగూడెం, తిరువూరు, విసన్నపేట, మైలవరం తదితర మండలాల పరిధిలోని గ్రామాల్లో కిడ్నీ వ్యాధితో వందల మంది పిట్టల్లా రాలిపోతున్నారని, తక్షణమే ప్రభుత్వం అఖిలపక్ష కమిటీ సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు కోరారు. విజయవాడ గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్‌లో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, కార్యదర్శివర్గ సభ్యులు పివి ఆంజనేయులు, కోటా కల్యాణ్, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్‌లతో కలిసి ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. కిడ్నీ ఆస్పత్రిని వెంటనే నిర్మించాలని, శుద్ధి చేసిన కృష్ణా నీటిని కుళాయిల ద్వారా ఇంటింటికీ అందించాలని, కిడ్నీ బాధితులకు రూ.5 వేలు పెన్షన్ ఇవ్వాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోరుతూ బాధితుల తరుపున ఈ నెల 24న ఎ.కొండూరులో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఎ.కొండూరులో గత పదేళ్ల కాలంలో 300 మంది కిడ్నీ వ్యాధితో చనిపోయారని, జిల్లా వ్యాప్తంగా మరో 500 మంది వరకు మృత్యువాత పడ్డారని పేర్కొన్నారు. కిడ్నీ వ్యాధి బారిన పడి చికిత్స పొందుతున్న వారు మరో 2 వేల మందికి పైగా ఉన్నారని తెలిపారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు ఎ కొండూరు మండలంలో 63 మంది మృత్యువాత పడ్డారని అన్నారు. తక్షణమే కిడ్నీ వ్యాధిగ్రస్తులకు సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలను నిర్మించాలని కోరారు. కిడ్నీ వ్యాధి గ్రస్తులకు, డయాలసిస్ రోగులకు అన్ని రకాల మందులు ఉచితంగా పంపిణీ చేయాలని, డయాలసిస్ రోగులకు ఇస్తున్న పెన్షన్‌ను రూ.20 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

గ్రామ సభలను విజయవంతం చేయండి

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో శుక్రవారం జరగనున్న గ్రామ సభల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. పంచాయతీల్లో గ్రామ సభలను నిర్వహించడం ద్వారా ప్రజలకు పలు అంశాలపై ప్రభుత్వం అవగాహన కల్పించనుందని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టి గ్రామ సభల నుంచే అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నదని తెలిపారు.

నేడు గ్రీవెన్స్ రద్దు : అశోక్ బాబు

టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరగాల్సిన గ్రీవెన్స్ రద్దయింది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు జరగనున్న నేపథ్యంలో ప్రజావేదిక కార్యక్రమం రద్దు అయిందని టిడిపి కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పలు ఫిర్యాదులు

టిడిపి కార్యాలయంలో గురువారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో పలు సమస్యలపై ప్రజలు ఫిర్యాదు చేశారు. బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి గ్రీవెన్స్ నిర్వహించారు. పిజి కోర్సుల్లో చేరే రూరల్ ప్రాంత డాక్టర్ల రిజర్వేషన్‌ను 15 శాతానికి కుదించారని పలువురు డాక్టర్లు ఫిర్యాదు చేశారు. దీంతో పాటు కళాశాలలను కూడా కుదించడంతో ప్రభుత్వ డాక్టర్లకు కూడా అన్యాయం జరుగుతోందని తెలిపారు.

గతంలో ఉన్న రిజర్వేషన్‌ను కొనసాగించి తగిన వేతనం అందించాలని కోరారు. ఎపిశాట్-ఆర్‌డి సంస్థలో పదేళ్లుగా డిఆర్‌పిలుగా పనిచేస్తున్న తమను తాత్కాలికంగా ఉద్యోగాల నుంచి తొలగించారని పలువురు తెలిపారు. విధుల్లోకి తీసుకోవాలని హైకోర్టు చెప్పినా తమను రానివ్వకుండా డైరెక్టరు జగదీష్ అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేశారు.

శ్రీవారి సన్నిధిలో చిరంజీవి దంపతులు

శ్రీవారి సేవలో చిరంజీవి, మంత్రి ఆనం

ప్రజాశక్తి - తిరుమల:

తిరుమల శ్రీవారి సేవలో ప్రముఖులు పాల్గొన్నారు. గురువారం వేకువజామున ప్రముఖ సినీ హీరో చిరంజీవి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని సందర్శించుకున్నారు. పుట్టిన రోజు సందర్భంగా తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని చిరంజీవి దర్శించుకున్నారు. శ్రీవారి దర్శనానంతరం ఆలయం వెలుపల మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా, సస్యశ్యామలంగా ఉండాలని కోరుకున్నానని తెలిపారు. మంత్రి వెంట తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, ఆనం కైవల్యారెడ్డి తదితరులు ఉన్నారు.

సిఎస్‌కు ఫిర్యాదు చేస్తున్న రవికుమార్

నకిలీ సర్టిఫికెట్లపై సిఐడి దర్యాప్తు

- మాజీ స్పీకర్ తమ్మినేనిపై ఎమ్మెల్యే రవికుమార్ ఫిర్యాదు

ప్రజాశక్తి - ఆమదాలవలస

తెలంగాణలోని మహాత్మా గాంధీ లా కళాశాలలో మూడేళ్ల లా చదివానని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం చూపించిన నకిలీ డిగ్రీ సర్టిఫికెట్ వ్యవహారంపై సిఐడి దర్యాప్తు చేయించాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ కోరారు. ఈ మేరకు అమరావతిలోని సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్‌ను గురువారం కలిసి ఆయన ఫిర్యాదు చేశారు. తమ్మినేని నకిలీ సర్టిఫికెట్ వ్యవహారంపై 2022 నుంచి పోరాటం చేస్తున్నానని తెలిపారు. దీనిపై దర్యాప్తు చేయాలని రాష్ట్రపతి కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చినా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు.

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చదివి పాసైనట్లు తమ్మినేని సర్టిఫికెట్లు తయారుచేశారని ఆరోపించారు. తమ యూనివర్సిటీలో తమ్మినేని డిగ్రీ చేయలేదని ఆ వర్శిటీ రిజిస్ట్రార్ రాతపూర్వకంగా స్పష్టం చేశారని పేర్కొన్నారు. రాష్ట్రపతి లేఖ, బిఆర్‌ఎయు ఓపెన్ యూనివర్సిటీ ఇచ్చిన వివరాలను పూర్తిగా పరిశీలించి సిఐడి విచారణకు ఆదేశించాలని, తమ్మినేనిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో తూర్పు కాపు సాధికార కమిటీ కన్వీనర్ పల్లి సురేష్ ఉన్నారు.

అచ్చెన్నకు వినతిపత్రం అందజేస్తున్న ఎవి నాగేశ్వరరావు

వేతన బకాయిలు చెల్లించండి

- ఎపి ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులకు 18 నెలలుగా వేతనాలను చెల్లించడం లేదని తక్షణం వేతన బకాయిలు చెల్లించాలని సిఐటియు అనుబంధ సంఘం అయిన ఎపి ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం వ్యవసాయశాఖ మంత్రి కె అచ్చెన్నాయుడుకు ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్‌వి నరసింహారావు వినతిపత్రం అందజేశారు. వ్యవసాయశాఖలోని రైతు సాధికారత సంస్థ ద్వారా కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు గత ప్రభుత్వం వేతనాలను సక్రమంగా చెల్లించకపోవడం వల్ల 18 నెలలుగా ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. వేతన బకాయిలు చెల్లించడంతోపాటు ఇఎస్‌ఐ, పిఎఫ్, టిఎ, డిఎ, ఆరోగ్య బీమా, ప్రమాద బీమాను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వేతనాలకు సంబంధించిన బడ్జెట్‌ను, ఫండ్‌ను రైతు సాధికారత సంస్థకు చెల్లిస్తామని ఫెడరేషన్ నాయకులకు ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.

ఏడాదిన్నర కనిష్టానికి జిడిపి..!

- జూన్ త్రైమాసికంలో 6 శాతమే
- పట్టణ వినిమయంలో తగ్గుదల
- ఇక్రా రేటింగ్స్ అంచనా

న్యూఢిల్లీ : భారత వృద్ధి రేటు ఏడాదిన్నర కనిష్టానికి పడిపోనుందని ప్రముఖ దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) ఏప్రిల్ నుంచి జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) 6 శాతానికి పరిమితమై.. ఆరు త్రైమాసికాల కనిష్ట స్థాయికి చేరొచ్చని విశ్లేషించింది. ప్రధానంగా ప్రభుత్వ మూలధన వ్యయం తగ్గుదల, పట్టణ వినియోగదారుల డిమాండ్‌లో క్షీణత వృద్ధి పతనానికి కారణం కావొచ్చని పేర్కొంది. వాతావరణ పరిస్థితుల ప్రభావంతో అనేక రంగాలు తిరోగమనాన్ని చవి చూశాయని తెలిపింది. అయితే ఆర్థిక సంవత్సరం చివరి నగంలో రికవరీ ఉండొచ్చని భావి ంచింది. స్థూలంగా 2024-25లో జిడిపి 6.8 శాతానికి తగ్గొచ్చని అంచనా వేసింది. 2023-24లో 8.2 శాతం వృద్ధి చోటు చేసుకున్న విషయాన్ని గుర్తు చేసింది.

"ప్రభుత్వ మూలధన వ్యయాలు, పట్టణ వినియోగదారుల విశ్వాసంలో తగ్గుదల చోటు చేసుకుంది. దీంతో గడిచిన క్యూ1లో వృద్ధి 6 శాతానికి పరిమితం కావడం ద్వారా ఆరు త్రైమాసికాల కనిష్ట స్థాయిని నమోదు చేయవచ్చు. 2024 డిసెంబర్ త్రైమాసికంలోనూ 7.8 శాతం వృద్ధి చోటు చేసుకుంది. 2023-24 జూన్ త్రైమాసికంలో 8.2 శాతం వృద్ధి నమోదయ్యింది" అని ఇక్రా రేటింగ్స్ పేర్కొంది. కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ ఆగస్టు 30న జూన్ త్రైమాసిక జిడిపి గణాంకాలను అధికారికంగా వెల్లడించనుంది.

"గడిచిన జూన్ త్రైమాసికంలో జిడిపి తగ్గుదలకు అనేక కారణాలున్నాయి. ఈ కాలంలో పార్లమెంటరీ ఎన్నికలు, కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో ప్రభుత్వ మూలధన వ్యయం మందగించడం వల్ల వివిధ రంగాలలో మందగమనం ఏర్పడింది. అదే విధంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వినియోగదారుల విశ్వాస సర్వే ప్రకారం పట్టణ వినియోగదారుల విశ్వాసం సన్నగిల్లింది. రుతుపవనాలు ఆలస్యంగా ప్రారంభం కావడం వినిమయ విశ్వాసాన్ని ప్రభావితం చేశాయి" అని ఇక్రా చీఫ్ ఎకనామిస్ట్ అదితి నాయర్ పేర్కొన్నారు.

బంగారం తనఖా రుణాలు రెట్టింపు

- ఐదేళ్లలో రూ.14.19 లక్షల కోట్లకు చేరిక
- పిడబ్ల్యుసి రిపోర్ట్

న్యూఢిల్లీ : వచ్చే ఐదేళ్ల కాలంలో బంగారం తనఖా రుణాలు రెట్టింపు కానున్నాయని పిడబ్ల్యుసి ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ప్రతీ ఏడాది ఈ రుణాలు సగటున 14.85 శాతం వృద్ధితో 2018-19 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.14.19 లక్షల కోట్లకు చేరొచ్చని అంచనా వేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ రుణాల విలువ రూ.7.1 లక్షల కోట్లుగా ఉందని 'స్పార్క్‌లింగ్ గోల్డ్: ది రైజ్ ఆఫ్ ఇండియాన్ గోల్డ్ లోన్ మార్కెట్' రిపోర్ట్‌లో తెలిపింది. భారతీయ కుటుంబాలు 25,000 టన్నుల బంగారాన్ని కలిగి ఉన్నాయి. భారతీయ కుటుంబాల వద్ద ఉన్న బంగారం విలువ దాదాపు రూ.126 లక్షల కోట్లుగా ఉంటుందని అంచనా. గత ఆర్థిక సంవత్సరంలో పెరిగిన బంగారం ధరలతో రుణ రేట్లు, ధరల విషయంలో రుణదాతలు అప్రమత్తంగా ఉండాలని నివేదిక సూచించింది. బంగారం ధరలో ఏదైనా భారీ తగ్గుదల చోటు చేసుకుంటే తీవ్ర సమస్యలను సృష్టించనుందని పేర్కొంది.

IKF Home Finance

ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్లాట్ నెం. 30/ఏ, సర్వే నెం. 83/1, మై హోమ్ ట్విట్జా, 11వ అంతస్తు, డైమండ్ హిల్స్, లుంబిని అవెన్యూ
400/20/132కెవి జిఐఎస్ సబ్‌స్టేషన్‌ప్రక్కన, ఎపిఐఐసి హైదరాబాద్ నాలెడ్జ్ సిటీ, రాయదుర్గ్, హైదరాబాద్-081

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు

అనుబంధం - IV - ఎ రూల్ 8 (6)కు నిబంధన చూడండి

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు.

సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా ది ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తాకట్టుపెట్టిన/చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని, ఐకెఎఫ్ హోమ్‌ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోబడి, దిగువ పేర్కొన్న పట్టికలో రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి ది ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగిలిన బకాయిలు తిరిగిరాబట్టుకొనుటకు ఇ-వేలంలో "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతి ప్రకారం" మరియు "ఏది ఎక్కడఉందో ఆ విధంగా" అమ్మబడును. రుణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు, బకాయిమొత్తం, స్థిరాస్తి యొక్క సంక్షిప్త వివరణ మరియు దానిపై తెలిసిన రుణభారాలు, స్వాధీనతా రకం, రిజర్వ్ ధర మరియు ధరావత్తు, వేలం తేదీ మరియు సమయం వివరాలు కూడా దిగువ ఇవ్వబడినవి.

రుణగ్రహీత పేరు : (1) శ్రీ సక్కా పైడిరాజశేఖర్ తండ్రి శ్రీ సక్క వరాహ లక్ష్మీ నరసింహ మూర్తి, (2) శ్రీమతి సక్క శాంతి భర్త శ్రీ సక్కవరాహ లక్ష్మీ నరసింహ మూర్తి, (3) శ్రీ సక్కవంశీ కృష్ణ తండ్రి శ్రీ సక్క వరాహ లక్ష్మీ నరసింహ మూర్తి, క్ర.సం. 1, 2 & 3ల చిరునామా : డోర్ నెం.6-248, సాయి నగర్ కాలనీ, గోసాల డౌన్ సింహాచలం దగ్గర, విశాఖపట్నం-530028.

రుణ ఖాతా నెం : LNVIZ01018-190000659 **డిమాండ్ నోటీసు తేదీ : 10-02-2022**

బాకీపడిన మొత్తం : 29.04.2022 నాటికి రూ. 34,91,131/- (రూపాయలు ముప్పైనాలుగు లక్షల తొంబైఒకవేల ఒకవంద ముప్పైఒకటి మాత్రమే) వడ్డీ+ వ్యయాలతో.

ఆస్తుల యొక్క వివరణ

సాయి నగర్, సర్వే నెం :188/2పి ద్వారా కవరుచేసినది, అడివివరంగ్రామం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు గోపాలపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలోని ప్లాట్ నెం. 27గల డోర్ నెం.6-247/1, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.1086448089, రెవెన్యూ వార్డు నెం.72, ప్లాట్ నెం.27 కలిగిన 1092 చ.అ.ల విస్తీర్ణపు ఆర్‌సిసి ఇంటితోసహా 167 చ.గ.లు లేదా 139.633 చ.మీ.ల విస్తీర్ణపు సైటు మొత్తం భాగం మరియు మొత్తం ఆస్తి సరిహద్దులు: **తూర్పు :** ప్లాట్ నెం:28, **పడమర :** ప్లాట్ నెం:26, **ఉత్తరం :** ప్లాట్ నెం : 13, **దక్షిణం :** 30 అ.ల వెడల్పు మున్సిపల్ రోడ్.

కొలతలు : తూర్పు నుండి పడమర : 30 అడుగులు లేదా 9.14 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం : 50 అడుగులు లేదా 15.24 మీటర్లు

రిజర్వు ధర : రూ. 42,00,000/-; ధరావత్తు : రూ. 4,20,000/- బిడ్ పెంపుదల : రూ. 15,000/-

వేలం తేదీ : 09.09.2024, సమయం : మ.01.00 నుండి మ. 02.00 వరకు.
అమ్మకం ముగిసేవరకు ఒకవేళ బిడ్ కొనసాగితే ప్రతిబిడ్‌కు ఐదు నిమిషాల అపరిమిత పొడగింపుతో ఉంటుంది.

ఏదేని స్పష్టీకరణలకు దయచేసి సంప్రదించండి :	**అధీకృత అధికారి : శ్రీ బల్ల కరుణాకర్‌రెడ్డి, మొబైల్ నెం. 79955 45355** **శ్రీ. ఖాసీం వలి షేర్, మొబైల్ నెం. 94929 27472**

కెవైసి పత్రాలతోపాటుగా ధరావత్తుతో బిడ్ దరఖాస్తులను దాఖలుకు చివరి తేదీ : **06.09.2024 సా. 04.00 గం.ల వరకు**

ముందస్తు అనుమతితో ఏదేని పనిరోజున ఆస్తి తనిఖీచేయు తేది : **04.09.2024న సా. 5.00గం.ల వరకు లేదా ముందుగా**

నియమ నిబంధనలు : (1) ఉద్దేశించిన బిడ్డర్ ఇ-వేలంలో పాల్గొనడానికి అభ్యర్థన లేఖతో పాటుయూటిఆర్ నంబర్ పంటి ఇఎండి డిపాజిట్ యొక్క రుజువును సమర్పించాలి, (1) గుర్తింపు రుజువు (కెవైసి) అనగా ఐడికార్డ్/ డ్రైవింగ్ లైసెన్స్/ పాస్‌పోర్ట్ మొదలైనవి, (2) ప్రస్తుత చిరునామా- కమ్యూనికేషన్ యొక్క రుజువు, (3) బిడ్డర్ యొక్క పాన్ కార్డ్ (4) చెల్లుబాటు అయ్యే ఇమెయిల్ ఐడి (5) సంప్రదింపు నెంబరు (6) అనలు పత్రాల స్కాన్ చేసిన కాపీలు కూడా కావున్న ఇ-మెయిల్ ఐడి: Recovery@ikfhomefinance.com కు సమర్పించబడిన మరియు సమర్పించాల్సిన చిరునామా ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ కార్పొరేట్ ఆఫీస్ వారి చిరునామాకు సమర్పించాలి: ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మై హోమ్ ట్విట్జా, 11వ అంతస్తు, ఎంహోటల్, హైటెక్‌సిటీ మెయిన్‌రోడ్, టి/ఎస్/ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్, రాయదుర్గ్, హైదరాబాద్, తెలంగాణ-500081. (2)ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఎండి) వివరాలు : ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిపేరున RTGS/ NEFT ద్వారా జమచేయాల్సిన ఇఎండి మొత్తం క్రింద ఇవ్వడ పేర్కొన్న ఖాతా వివరాలకు: **ఖాతా నెం.11520200014177, IFSC : FDRL:** 0001152, **బ్యాంక్ పేరు : ది ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ : విజయవాడ-520 002. (3)** మరింత స్పష్టత కోసం బిడ్డరుదారులు బ్యాంక్ ఆమోదించబడిన సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, బిల్డింగ్ 301, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, గుర్గావ్, హర్యానా-122015, https://www.bankeauctions.com, హెల్ప్ లైన్ **+91-124-4302020/21/22/ 23/24, +91-9700333933, ఇమెయిల్ ఐడి:** support@bankeauctions.com మరియు telangana@ c1india.com వారిని ఇ-వేలం తేదీకి ముందుగా సంప్రదించగలరు.

తేదీ : 22-08-2024, ప్రదేశం : విశాఖపట్నం **సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD

స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్
5-1-679, సురభి ఆర్కేడ్, బ్యాంక్ స్ట్రీట్, కోఠి,
హైదరాబాద్-500001.

అనుబంధం-4- ఏ (రూల్ 8 (6) నియమంను చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినది/ చార్జ్ చేయబడిన దిగువ వివరించబడిన స్థిరాస్తి, ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా/ నిర్మాణాత్మకంగా (లాంఛనప్రాయంగా) (వర్తింపునట్లుగా) స్వాధీనం చేసుకోబడినది, దానిని సెక్యూర్డ్ క్రెడిటర్ వారు **1) మెసర్స్ ప్రత్యూష రిసోర్సెస్ & ఇన్‌ఫ్రా (ప్రై) లిమిటెడ్,** డోర్ నెం: 25-40-12, ప్రత్యూష హౌస్, గంగులవారి వీధి, విశాఖపట్నం-530 001, **హామీదారు(లు) (2) (శ్రీ పరుచూరి రాజారావు (డైరెక్టర్ & హామీదారు),** తండ్రి శివ రామయ్య, కెరాఫ్ ప్రత్యూష రిసోర్సెస్ & ఇన్‌ఫ్రా (ప్రై) లిమిటెడ్, డి-1, తిరువిక ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై 600032, **(3) శ్రీ.పరుచూరి వెంకయ్య (ప్రభాకర రావు (డైరెక్టర్ & హామీదారు),** తండ్రి వెంకయ్య నాయుడు, హెచ్‌ఐజి-231, సెక్టార్-4, ఎంవిపి కాలనీ, విశాఖపట్నం-530017, **(4) శ్రీ పి.వి.భాస్కరరావు (హామీదారు),** తండ్రి పి వెంకయ్య నాయుడు, హెచ్‌ఐజి-231, సెక్టార్-4, ఎంవిపి కాలనీ, విశాఖపట్నం-530017, **(5) శ్రీ.గంటా శ్రీనివాసరావు (హామీదారు),** తండ్రి చిన్న రోశయ్య, హెచ్‌ఐజి-231, సెక్టార్-4, ఎంవిపి కాలనీ, విశాఖపట్నం-530017, **(6) శ్రీ. కొండయ్య బాల సుబ్రమణ్యం (హామీదారు),** తండ్రి కొండయ్య, ఫ్లాట్ నెం:26, ఎంఐజి, సెక్టార్-5, ఎంవిపి కాలనీ, విశాఖపట్నం-530017, **(7) శ్రీమతి నార్ని అమూల్య (గ్యారంటర్),** తండ్రి (లేట్) ఎన్.సాంబశివ రావు, ఫ్లాట్ నెం:2, త్రివేణి టవర్స్, బాలయ్యశాస్త్రి లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013, **(8) మెసర్స్ ప్రత్యూష ఎస్టేట్స్ (ప్రై) లిమిటెడ్ (హామీదారు),** డోర్ నెం: 25-40-12, ప్రత్యూష హౌస్, గంగులవారి వీధి, విశాఖపట్నం-530 001, **(9) మెసర్స్ ప్రత్యూష గ్లోబల్ ట్రేడ్ (ప్రై) లిమిటెడ్ (హామీదారు),** డోర్ నం: 25-40-12, ప్రత్యూష హౌస్, గంగులవారి వీధి, విశాఖపట్నం-530 001 నుండి ఇండియన్ బ్యాంక్, ఎస్ఎఎం బ్రాంచ్, **సెక్యూర్డు క్రెడిటర్‌కు బకాయిలు (13.08.2024 నాటికి) రూ.416,97,48,922.75 (రూపాయలు నాలుగువందల పదహారుకోట్ల తొంభైఏడు లక్షల నలభైఎనిమిది వేల తొమ్మిది వందల ఇరవైరెండు & డెబ్బైఐదు పైసలు మాత్రమే)ల** రికవరీ కొరకు **25.09.2024న "ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే మరియు ఉన్నది ఉన్నట్లు"** ప్రతిపాదిన విక్రయించబడును. ఇ-వేలం విధానం ద్వారా విక్రయించుటకు తీసుకురాబడుటకుద్దేశించిన ఆస్తి యొక్క వివరాలు దిగువ విధంగా కలవు:

ఆస్తి యొక్క వివరణాత్మక వివరణ: ఆస్తి: శ్రీ.పరుచూరి రాజారావు & శ్రీ.గంట శ్రీనివాస రావు వారిపేరునగల ఎంవిపి కాలనీ, పెదవాల్తేరు, జివిఎంసి, విశాఖపట్నం జిల్లా-530017 లోగల 503.00 చ.గ.ల విస్తీర్ణంతో సర్వే నెం.10, ప్లాట్ నెం.231/1లోని నివాసిత బిల్డింగ్ (గ్రౌండ్, మొదటి & రెండవ అంతస్తు) యొక్క ఇఎం (పత్రం నెం.1084/1996 ప్రకారం). సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ఎం.వి.పాలెం ప్లాట్ నెం.240/4 హెచ్‌ఐజి, ఉత్తరం: ఎం.వి.పాలెం ప్లాట్ నెం.230/4 హెచ్‌ఐజి, దక్షిణం: ఎం.వి.పాలెం ప్లాట్ నెం.232/4 హెచ్‌ఐజి.

ఆస్తి పై రుణభారాలు	నిల్
రిజర్వు ధర	Rs.7,52,17,000/-
ధరావత్తు మొత్తం	Rs.75,21,700/-
బిడ్ పెంపుదల మొత్తం	Rs.1,00,000/-
ఇ-వేలం తేదీ & సమయం	25.09.2024; 12 noon to 5 pm
ఆస్తి ఐడి నెం.	IDIBSAMLH53

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు మా ఇ-వేలం సర్వీసు ప్రొవైడర్ పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (https:www.ebkary.in)ను బిడ్డరుదారులు దర్శించగలరు. సాంకేతిక సహాయానికి దయచేసి కాల్ చేయండి 8291220220. రిజిస్ట్రేషన్ స్టేటస్ మరియు ఈఎండిస్టేటస్ కొరకు దయచేసి support.ebkray@psballiance.comకు ఇమెయిల్ చేయండి.

ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం నియమ నిబంధనలకు కోసం దయచేసి దర్శించండి: https:www.ebkary.in మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కొరకు, దయచేసి సంప్రదించండి, పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించు నెం.8291220220

వెబ్‌సైట్: https:www.ebkary.in లో ఆస్తిని శోధిస్తున్నప్పుడు పై పేర్కొన్న ఆస్తి ఐడి నెంబరును బిడ్డరులు ఉపయోగించాలి.

తేది: 20-08-2024 **సం/- అధీకృత అధికారి,**
ప్రదేశం: హైదరాబాద్ **ఇండియన్ బ్యాంక్**

Bank Website www.indianbank.in
E-auction website
Property Location
Photos of Property

సంప్రదించు వ్యక్తి: 1) శ్రీ.నాగ్ మణి-అధీకృత అధికారి-9499675486,
2) శ్రీ.నిశాంత్ శుక్లా- ఓఎం: 9454488755

ఫారం-జి
నవోలిన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ ఆపరేటింగ్
ఆసక్తి వ్యక్తీకరణ కోసం ఆహ్వానం
ఎస్ఇసిసి ఇన్ పవర్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రీ
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్ట్సీ బోర్డు ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36ఎ యొక్క సబ్-రెగ్యులేషన్ (1) క్రింద)

సంబంధిత వివరాలు

1.	కార్పొరేట్ డెటార్ పేరు PAN మరియు CIN/ LLP నెంబరుతోసహా	మెసర్స్ నవోలిన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ CIN:U45200TG2010PTC068516
2.	రిజిష్టర్డు ఆఫీసు చిరునామా	ఇంటి నెం.6-3-1090/1/1, 3వ అంతస్తు,ఉమా హైదరాబాద్ హౌస్, రాజ్ భవన్ రోడ్డు, సోమాజిగూడ, హైదరాబాద్-500 082, తెలంగాణ.
3.	వెబ్‌సైట్ యొక్క యూఆర్ఎల్	http://www.naolininfra.com/
4.	స్థిర ఆస్తులు మెజారిటీ ఉన్న స్థలం వివరాలు	తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ మరియు పరిసరాలు దేశంలోని వివిధ ప్రదేశాల్లో సమకూర్చబడినవి
5.	ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల ఇన్‌స్టాల్‌చేసిన సామర్థ్యం	వర్తించదు- టెండర్లలో పాల్గొనడం ప్రాదిపతికన కార్పొరేట్ డేటార్ ప్రాజెక్టును చేపట్టును.
6.	చివరి ఆర్థిక సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల పరిమాణం& విలువ	ఆడిట్ చేయబడిన లేటెస్ట్ ఫైనాన్షియల్స్ టర్నోవర్ వరంగా వివరాలు ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు రూ. 168.07 కోట్లు, ఆర్థిక సంవత్సరం 2023-24 కొరకు వర్తించదు
7.	ఉద్యోగులు/ కార్మికుల సంఖ్య	నిల్
8.	రెండు సంవత్సరాల అందుబాటులోఉన్న ఆర్థిక నివేదికలు (షెడ్యూళ్లతో)సహా తదుపరి వివరాలు, రుణదాతల జాబితా యుఆర్ఎల్ వద్ద లభించును.	ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు లేటెస్ట్ ఆడిట్ చేయబడిన వివరాలు అందుబాటులో ఉన్నవి దీనికోసం రిజల్యూషన్ ప్రొఫెషనల్‌ను దిగువ ఇ-మెయిల్ వద్ద నుంచి పొందవచ్చును. cirp.naolin@gmailcom.
9.	కోడ్‌లోని సెక్షన్ 25(2) (హెచ్) క్రింద రిజల్యూషన్ దరఖాస్తులకు అర్హత యుఆర్ఎల్ వద్ద లభించును	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌ను దిగువ ఇ-మెయిల్ వద్ద నుంచి పొందవచ్చును. cirp.naolin@gmail.com.
10.	ఆసక్తి వ్యక్తీకరణకు స్వీకరణకు చివరి తేదీ	07-09-2024
11.	నిర్ణీత రిజల్యూషన్ దరఖాస్తుదారుల ప్రొవిజినల్ జాబితా జారీ తేదీ	17-09-2024
12.	ప్రొవిజినల్ లిస్ట్ అభ్యంతరాలను సమర్పించుటకు చివరి తేదీ	22-09-2024
13.	నిర్ణీత రిజల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేదీ	02-10-2024
14.	నిర్ణీత రిజల్యూషన్ దరఖాస్తుదారులకు రిజల్యూషన్ ప్లాన్ కొరకు ఇన్ఫర్మేషన్ మెమోరాండం, ఎవల్యూషన్ మ్యాట్రిక్స్ మరియు అభ్యర్థన జారీ తేదీ	07-10-2024
15.	రిజల్యూషన్ ప్లాన్స్ సమర్పించుటకు చివరి తేదీ	06-11-2024
16.	ఇఓఐ దాఖలుకు ప్రాసెస్ ఇమెయిల్ ఐడి	cirp.naolin@gmail.com

సం/-
మలిగి మధుసూధన రెడ్డి,
రిజల్యూషన్ ప్రొఫెషనల్,
నవోలిన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్

తేది : 23-08-2024
ప్రదేశం: హైదరాబాద్

రిజిష్టర్ నెం. IBBI/ IPA-001/IP-P00843/ 2017-2018/11427
AFA: AA1/11427/02/291024/106193.
చిరునామా: ఎస్ఎంఆర్ లయన్ కార్ప్,
4వ అంతస్తు, హెచ్ఎన్ఆర్ ఐడెన్, క్రీమ్ స్టోన్ పక్కన,
రోడ్ నెం. 2, బంజారాహిల్స్, హైదరాబాద్,
తెలంగాణ-500034.
Email: cirp.naolin@gmail.com